

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక 53, 54వ డివిజన్లు రైల్వే వీధి, భగత్ సింగ్ కాలనీ, ఇస్లామ్ పేట,ఆటో వీధి,జనార్ధన్ రెడ్డి కాలనీ, వెంకటేశ్వర పురం తదితర ప్రాంతాలలో నిర్వహిస్తున్నపారిశుద్ధ్య పనులను నగర పాలక ఇన్‌ఛార్జి కమిషనర్ వై.ఓ. నందన్ పర్యవేక్షించారు. సోమవారం విధి నిర్వహణలో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లల్లో రోడ్లపై నిరుపయోగంగా విద్యుత్ స్తంభాలను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుద్ధ్య విభాగం సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ నందన్

మామిడికి గిట్టుబాటు ధరలు..

కోతలు ప్రారంభం - బంగినపల్లి ధర టన్ను రూ 60 వేలు

ఇప్పుడిప్పుడే మామిడి కాయలు కోతలు ప్రారంభ మవుతున్నాయి. బంగినపల్లి మామిళ్లకు గిట్టు బాటు ధరలు లభిస్తున్నాయి. కాయల నాణ్యత బట్టి బంగినపల్లి మామిడి పండ్లను టన్ను రూ. 60 వేల నుంచి రూ. 70 వేల వరకు ధర పలుకుతోంది. గిట్టుబాటు ధరల లభిస్తుండటంతో రైతులకు కొంత ఊరట లభించినట్లయింది.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు కేంద్రంగా పనిచేస్తున్న దళారులు బంగినపల్లి కొనుగోలు చేసి చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇప్పటివరకు అక్కడక్కడ కొన్ని తోటల్లో మాత్రమే మామిడి కాయలు పక్వానికి వచ్చాయి. అత్యధిక తోటల్లో మరో మూడు వారాలు ఆగితే గాని బంగినపల్లి మామిడి పక్వ దశకు వచ్చే అవకాశం లేదు. కొద్ది మొత్తంలో మాత్రమే బంగినపల్లి మామిళ్ల కోత దశకు రావడంతో మామిడి ఫల సాయం కొనుగోలు చేసిన కౌలు వ్యాపారులకు గిట్టుబాటు ధరలు లభిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలోని 95శాతం మంది రైతులు పూతలు రాకముందే మామిడి ఫలసాయన్ని కౌలు వ్యాపారులకు విక్రయిస్తారనే విషయం తెలిసిందే. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, చీడ, పీడల విజృంభణ వంటి సమస్యల వల్ల ఈసారి మామిడి పంట దిగుబడి 30శాతం లోపే ఉందనే విషయం తెలిసిందే. పంట దిగుబడి దిగనాసిగ ఉండటంతో చిల్లర వ్యాపారులు ఎగుమతి వ్యాపారుల కన్నా అధిక ధరలకు బంగినపల్లి మామిళ్లని కొనుగోలు చేస్తున్నారు.చిల్లర వ్యాపారులు టన్ను 80వేల రూపాయల ధరకు బంగినపల్లి మామిడిని కొంటున్నారు. ఉలవపాడు మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన తాత్కాలిక దుకాణాలతో చిల్లర వ్యాపారులు ప్రతి ఏటా మామిడి పండ్లను విక్రయిస్తారు. ఇప్పటికే 10 శాతం చిల్లర దుకాణాలు జాతీయ రహదారి పక్కన వెలిశాయి. ఈనెలాఖరుకు జాతీయ రహదారికి రెండువైపులా వందలాది తాత్కాలిక చిల్లర దుకాణాలు ఏర్పాటయ్యే అవకాశముంది. చిల్లర దుకాణాలలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులకు కిలో బంగినపల్లి మామిళ్లను 120 నుంచి రూ. 130 వరకు అమ్ముతున్నారు. మేలిమి నాణ్యత కలిగిన బంగినపల్లి మామిళ్లకు మంచి ధరలే పలుకుతున్నప్పటికీ తక్కువ నాణ్యత కలిగిన కాయలను వ్యాపారులు టన్ను 50వేల రూపాయలు ధరకే కొనుగోలు చేస్తున్నారు. అయినా ఇతర జిల్లాల ధరలను సాకుగా చూపి బంగినపల్లి మామిళ్లకు ధరలు తగ్గించడానికి దళాలు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో మామిడి ఎక్కువగా పండే కష్ణ ,గోదావరి జిల్లాల్లో కాయల నాణ్యత తక్కువగా ఉండటంతో బంగినపల్లి మామిళ్ళ ధరలు తగుముఖం పట్టాయి. ఆ జిల్లాలతో పోలిస్తే కందుకూరు నియోజకవర్గంలోని ఎర్ర నేలల్లోని మామిడి తోటలో మేలిమి నాణ్యత గల బంగినపల్లి మామిళ్లు లభిస్తాయి. అందువల్లనే అసలు తక్కువ ధరకే బంగినపల్లి మామిళ్ళల్లో లభిస్తున్నప్పటికి ఛత్తీస్గడ్, మహారాష్ట్ర వ్యాపారులు ఇప్పటికే కందుకూరు నియోజకవర్గంలోని మామిళ్లపై దష్టి సాధించారు. త్వరలో ఈ ప్రాంతంలో ఢిల్లీ ,ఒడిస్సా రాష్ట్రాల వ్యాపారులు కూడా బంగినపల్లి మామిళ్ల కొనుగోలుకు వచ్చే అవకాశం ఉంది. అయితే వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలు మామిడి కౌవుల వ్యాపారులను భయపెడుతున్నాయి. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే రెండుసార్లు స్వల్పంగా గాలి వానలు వచ్చాయి. ఈ వారంలోనూ గాలి వానలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే దక్షిణ కోస్తాలోని కొన్ని ప్రాంతాలలోనే గాలివానలో వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించటం కొంత ఊరట కలిగిస్తుంది. ఆ కొన్ని ప్రాంతాలలో కందుకూరు నియోజకవర్గం ఉందా? లేదనేది గాలి వానలు వచ్చేదాకా తెలియదు. పదేపదే గాలివానలు చెల్లరేగితే మామిడి ధరలు పడిపోయే ప్రమాదముంది.

కొద్ది మొత్తంలో కోసి కుప్ప పోసిన మామిడి కాయలు

తోటలో వక్కానికి వచ్చిన మామిడి కాయలు

భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు : భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ఆ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

అర్జీదారులకు మంచినీరు, భోజన వసతి

ప్రతిసోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు కలెక్టర్ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. గత మూడురోజులుగా ఎండ తీవ్రత పెరిగిన దష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులకు మంచినీరు, భోజన సదుపాయాలు ఊరటనిచ్చాయి. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని నగరంలో ఏద్కెనా కూడలిలో ఏర్పాటుచేయుటకు అనుమతిని ఇప్పించాలని కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ నేతలు అర్జీని అందజేశారు. జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో.. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చపపాలని అధికారులను ఇంచార్జ్ కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు.

ఎస్‌పి కార్యాలయంలో.. స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో సోమవారం 119 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించామని, ఈ పిర్యాదులన్నింటిపై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ .సౌజన్యగారు, డిటిసి డిఎస్‌పి గిరిధర్ ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్

పర్యావరణ పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు లోని విద్యా వనరులు కేంద్రం దగ్గర ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకట్రావు, నూతనంగా విధుల్లో చేరిన ఎంఇఒకె శ్రీనివాసులు సోమవారం సాయంత్రం మొక్కలు నాటారు. అన్నిప్రభుత్వ కార్యాలయాలు దగ్గర మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంపిడిఒ వైవెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఇంకా ఎస్ఐ, ఎంఇఒ కె శ్రీనివాసరావు మాట్లాడారు. సర్పంచి పాలకుర్తి శంకర్, గ్రామ పెద్దలు వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య చెన్నారెడ్డి మహేష్ రా ఊరు వేణు ఉన్న వెంకటేశ్వర్లు ఉన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

నేడు జిల్లా సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నేడు లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలను సృష్టించేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. అన్యాయమైన 'వక్ఫ్ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించచేసుకోవడంతోపాటు, రాష్ట్రప్రతి ఆమోదం తీసు కోవడం దారుణమన్నారు. నిజానికి ఈ వక్ఫ్‌సవరణ చట్టాన్ని 232 వ్యతిరేకిస్తూ ఓటింగ్ చేశారంటే ఈ చట్టం ఎంత ప్రమాదకరమైనదో ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. ఈ వక్ఫ్ సవరణ చట్టం వల్ల ఏర్పడనున్న ప్రమాదాన్ని ప్రజలకు వివరించేందుకు, నేడు జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎంఎల్‌సిలు కె.ఎస్ లక్ష్మణరావు, విఠపు బాలసుబ్రమణ్యం పాల్గొని ప్రసంగిస్తారన్నారు.విజయవంతం చేయాలని కోరారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఏ ఇంటూరి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 25 వ వార్డు గాయత్రి నగర్ లో సోమవారం రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న నూతన సి.సి డ్రైయిన్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, పెంట్రాల సుబ్బారావు, గుర్రం మల్లికార్జున, బత్తిన వెంకయ్య, బత్తిన మాల్యాద్రి, చిట్టాబత్తిన మాలకొండయ్య, నవులూరి మాలకొండయ్య, పొడపాటి నాగేశ్వరరావు, రావూరి రామకోటయ్య, ముచ్చు వేణు, శ్రీహరి నాయుడు కాంట్రాక్టర్ కంద్రా నర్సయ్య, దివి శంకర్ ఉన్నారు.

పేదలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : .శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో నిరాశ్రయులకు, యాచకులకువేసవిని పురస్కరించుకుని చెప్పులు,మజ్జిగ ప్యాకెటు సోమవారం పంపిణీ చేశారు. టిడినపి పట్టణ కోశాధికారి కొత్తూరి వెంకట సుధాకర్ రావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, సొసైటీ అడ్వైజర్ కమిటీ మెంబర్ రవ్వా వెంకట సాయి దుర్గ, సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు,గుర్రం చిన్న అల్లూరయ్య, కొత్తూరి శ్రీలక్ష్మి, గోనుగుంట సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు.

వలేటి రాఘవులకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఐ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వలేటి రాఘవలు నాలుగో వర్ధంతి ఓవి రోడ్ లోని ఆయన స్థూపం వద్ద జరిగింది. ముందుగా వలేటి రాఘవులు సతీమణి ఓలేటి కోటేశ్వరమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరు మాలకొండయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాలకొండయ్య రాఘవులు సేవలను కొనియాడారు. ఓలేటి స్టాలిన్, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్, వై.ఆనందమోహన్, కే మురళి, నత్తా రామారావు, డి ఆదినారాయణ, కోటేశ్వరరావు, బాల బ్రహ్మచారి, ఆలూరి చంద్ర, దండోరా దాస్ ఉన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో

ప్రీతమ్‌కు 129వ ర్యాంకు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణానికి చెందిన భద్రిరాజు వెంకట మణి ప్రీతమ్ జెఇఇ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిల్లో 129 ర్యాంకును సాధించారు. శనివారం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో 99.9945049 ప్రెసెంటిల్ తో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీ లో 129 ర్యాంక్ సాధించాడు. ప్రీతమ్ తల్లి తండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులు. భద్రిరాజు నారాయణ మూర్తి గుడ్లూరు జెడ్‌పిహెచ్ గణిత ఉపాధ్యాయుడుగా,రజని జెడ్‌పిహెచ్ ముండ్ల మూరివారిపాలెంలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 14 లక్షల 75 వేల మంది జేఈఈ మెయిన్స్ పరీక్షలు రాసిన తరుణంలో తమ కుమారుడికి 129 ర్యాంకు రావడం పట్ల ప్రీతమ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

వెంకట మణి ప్రీతమ్

బలవంతపు భూ సేకరణ ఆపాలి

భారత్ పెట్రోల్, సోలార్ పరిశ్రమలకు భూములివ్వలేం.. - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కరేడు ప్రాంతానికి సంబంధించిన రైతులు, ప్రజలు తమ భూములు ఇవ్వలేమంటూ ధర్నా చేశారు. మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు అధ్యక్షతన ధర్నా జరిగింది. మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామికరణ కోసం సారవంతమైన భూములను తీసుకోవాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ భూములు తీసుకోవడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, ప్రజలు తీవ్రగా నష్టపోతారన్నారు. అందుకని మా భూములు ఇవ్వము భూసేకరణ చేయొద్దని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ పారిశ్రామికరణ పేరుతోటి విలువైన భూములను కార్పొరేటు సంస్థలకి ప్రభుత్వం కట్టబెడుతుందన్నారు. భూముల మీద వ్యాపారం చేయడం తగదన్నారు. బలవంతపు భూసేకరణను పూర్తిగా ఆపాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ శ్రీపూజకి అందజేశారు. సబ్ కలెక్టర్ స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కుంకాల రామ సుబ్బారెడ్డి,దారం శ్రీనివాసులు,రమణయ్య లింగారెడ్డి రామకోటి రెడ్డి, గంజి రామకోటయ్య ,సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ , కందుకూరు పట్టణ సిపిఎం సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా, సిపిఎం మాజీ కౌన్సిలర్ నాదెళ్ళ కోటేశ్వరరావు ,ఎస్ కే మల్లికా ,ఎం పద్మ ,ఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఎస్ఏ గౌస్

కందుకూరులో ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు

సెన్సార్ పద్ధతిలో వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చే విధానాన్ని ఆర్టిఒ కార్యాలయాల్లోనే అమలు చేయాలని కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావుకి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్ మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో, టాక్సీ ,లారీ ,ప్రైవేట్ స్కూల్ బస్ ఇలా అనేక రంగాలు సంక్షోభంలో ఉన్నవి. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలం సెన్సార్ ట్రాకింగ్ సిస్టం ద్వారా అన్ని వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా మన రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో మాత్రమే సెన్సార్ ట్రాకింగ్ సిస్టం అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. కందుకూరు నియోజ కవర్గంలో ఉన్న వారందరు నెల్లూరు జిల్లా కేంద్రానికి వెళ్లి ఫిట్నెస్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలసి వుంది.వీటి వలన ఖర్చు అధికమవుతాయన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా కేంద్రంలో కాకుండా కందు కూరులో ఉన్న ఆర్టిఓ కేంద్రంలోనే సర్టిఫికెట్స్ ఇవ్వాలని కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రతినిధి బృదం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావుకి వినతిపత్రం అందేశారు. కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహం, మహేష్ ,ఆదామ్, జి కోటేశ్వ రరావు, మాధవ , టి రవి ,ఏ మాధవ, సిహెచ్ సురేష్, టి మాల కొండయ్య ,టి వెంకటేష్ ,ఎస్కే బషీర్, బి రమేష్ పాల్గొన్నారు.

ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ఉత్తమ ఎన్‌సిసి కేడెట్‌గా 'ప్రకాశం' విద్యార్థి

ప్రజాశక్తి-కందుకూరు

24(ఎ) బెటాలియన్ నెల్లూరుకి ప్రకటించిన ప్రకారం ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థిని పి. సాయి లక్ష్మి ప్రియంవద ఫైరింగ్, డ్రిల్ టెస్ట్, రాత పరీక్ష , ఇంటర్వ్యూ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి,ఉత్తమ ఎన్.సి.సి కేడెట్ అవార్డును గెలుచుకున్నారు.ఈ ఘనతను ప్రకాశం కళాశాలలో ఉన్న 34(ఎ) బెటాలియన్ ఎన్.సి.సి ఒంగోలు కేడెట్‌గా సాధించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ. 4500 నగదు బహుమతిని లెఫ్టినెంట్ కల్నల్ మోహన్.వి, సుబేదార్ మేజర్.పుష్పరాజ్.కె.యం చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ పురస్కారం కాలేజీకి గర్వకారణం. ప్రియంవద కషి, పట్టుదల,నిబద్ధత ఈ విజయంలో ముఖ్యపాత్ర పోషించిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య అభిప్రాయపడ్డారు.కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్. కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్.సి.సి శిక్షణ విద్యార్థుల్లో సజీవత, సమర్పణ భావనను కలుగజేస్తుంది. ప్రియంవద అందించిన ఈ ఘనత విద్యార్థులకు ఉత్తేజాన్ని కలిగిస్తుందని హర్షం వ్యక్తపరిచారు.తమ కళాశాల ఎన్.సి.సి కేడెట్లలో నైతిక విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, మరియు క్రమశిక్షణను పెంపొందించే విధంగా శిక్షణ అందించబడుతుంది. ప్రియంవద ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.రవి కుమార్ పేర్కొన్నారు.ప్రియంవద పోటీల్లో ప్రదర్శించిన ప్రతిభ 34(ఎ) బెటాలియన్‌కే గౌరవాన్ని తీసుకువచ్చిందని ఎన్.సి.సి కోఆర్డినేటర్ ఎస్.ఎన్. మీరావలి పేర్కొన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల యాజమాన్యం, అధ్యాపక బందం, విద్యార్థులు ఆమెను హదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థులలో ఎన్.సి.సి పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలుస్తుందన్నారు.

ఉత్తమ ఎన్‌సిసి అవార్డు అందుకుంటున్న సాయి లక్ష్మి ప్రియంవద

దళిత కుటుంబాలను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు : రూరల్ నియోజకవర్గం, అయ్యప్ప గుడి ప్రాంతంలోని ఉడ్ కాంప్లెక్స్ పరిధిలో నివాసం ఉన్న 25 దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని, సిపిఎం రూరల్ కమిటీ విజ్ఞప్తి చేసింది. సోమవారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణంలోని తిక్కనప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి దళిత కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా అధికారులకు విన తి పత్రం అందజేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ ఉడ్ కాంప్లెక్స్ పరిధిలో గత 30 ఏళ్ల నుంచి నివాసముంటున్న సుమారు 25 దళిత కుటుంబాలను రోడ్ల విస్తరణ పేరుతో అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఉన్నఫళంగా ఖాళీ చేయించారన్నారు. రోడ్ల విస్తరణ పనులకు తాము వ్యతిరేకించడం లేదని, అదే సమయంలో దళిత కుటుంబాలను వీధిపాలు చేయడం సరికాదన్నారు. కలెక్టర్ స్పందించి ఆయా కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య, కష్ణమూర్తి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

'మెడికవర్' సేవలు అభినందనీయం : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు : సామాజిక సేవలో మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం ముందుండి అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. మెడికవర్ హాస్పిటల్ సంస్థ తరపున ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కష్ణారెడ్డి సూచనలతో పోలీసు శాఖకు నగరంలోని మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి 100 బారీకేడ్లను సోమవారం అందజేశారు. రూ. 7లక్షల విలువైన ఈ బారీకేడ్లను నగరంలోని పోలీసు కవాతు మైదానంలో ఎస్‌పి ప్రారంభించారు. ఎస్‌పి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మెడికవర్ హాస్పిటల్ సంస్థ తమ వంతు బాధ్యతగా భావించి పనిచేయడంతోపాటు జిల్లా పోలీసు శాఖకు మెడికవర్ హాస్పిటల్ సంస్థ అండగా నిలవడం సంతోషకరమన్నారు. 100 బారీకేడ్లను అందించడం అభినందనీ యమంటూ మెడికవర్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెడికవర్ హాస్పిటల్స్ ఉన్నప్పటికీ నగరంలోని మెడికవర్ ఎంతో ప్రత్యేకమైందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సంస్థ ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కష్ణారెడ్డి జిల్లా వాసి కావడంతో ఈ ప్రాంతంపై ఆయన ప్రత్యేక అభిమానం చూపుతుంటారని గుర్తు చేశారు. అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య, నగర డిఎస్‌పి పి.సింధుప్రియ, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, భద్రత కో - ఆర్డినేటర్ అనీల్, పిఆర్ఒ చందు వర్మ, ట్రాఫిక్ విభాగం సిఐలు వెంకటరెడ్డి, రామకష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

బారికేడ్లు అందజేస్తున్న దృశ్యం

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అర్బన్ ప్రాజెక్ట్ బి సెక్టార్ పరిధిలోని దూబగుంట ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సి డి పి ఒ కె శర్మిష్ట ప్రకాశం ఆదేశాల మేరకు "పోషణ పక్వాడ" ప్రోగ్రామ్ నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసు కోవడం వలన ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు. సూపర్‌వైజర్ ఎల్ లక్ష్మీదేవి, అంగనవాడి కార్యకర్తలు ఎన్ మాధవి, ఎం బేబి ఝాన్సీ, వై స్వాతి, బి సునీత, డి అనూష ఉన్నారు.

నెల్లూరు : సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఫీల్డ్ ఆఫీస్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్, వారి సంయుక్త ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురం లోని జనార్ధన్ రెడ్డి కాలనీలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్‌లో పోషణ్ పక్వాడ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు మహిళలు పాల్గొన్నారు.

కందుకూరులో..

పలుచోట్ల భూసార పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : మండల వ్యవసాయ అధికారి బి . రవికుమార్ అధ్యక్షతన గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం, అమ్మవారిపాలెం రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, మట్టినమూనా పరీక్షలపై అవగాహన కల్పించారు. మట్టి నమూనా పరీక్షల వల్ల పొలం సారవంతం, పోషకాల స్థితి, పోషకాల లోపం వంటివి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు, రైతులు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పి. సుధా రాణి, జి.హరి కష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి -సైదాపురం : మండల పరిధిలోని కమ్మవారి పల్లిలో భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఒ హైమావతి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ పుష్ప ఉన్నారు.

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

మండలంలోని పలుకూరు, మహాదేవపురం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో రైతులకు భూసారం పరీక్షలు,వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాము మాట్లాడారు. కందుకూరు మండలానికి 2025 -26 సంవత్సరానికి మొత్తం 984 మట్టి నమూనాల పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారని, దీనికి సంబంధించి ఏప్రిల్ 21నుండి 30 తేదీ వరకు అన్ని గ్రామాలలో రైతులకు భూసార పరీక్షల మీద అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పలుకూరు, మహాదేవపురం గ్రామ,ఉద్యాన వ్యవసాయ సహాయకులు ఐ. బ్రాహ్మణి మరియు షేక్. నజీర్ భాష, రైతులు పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్ మండలంలో..

వక్ఫ్‌బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

దేశవ్యాప్తంగా వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగే నిరసనలలో భాగంగా సోమవారం కావలి జెండా చెట్టు సెంటర్ నుంచి ఆర్.డి.ఒ.ఆఫీస్ వరకు కావలి ముస్లిం జెఎసి శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళు లర్పించారు. ఆ తరువాత వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలంటూ నినాదాలు చేస్తూ నల్ల జెండాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కావలి ముస్లిం జెఎసి సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మహిళలు, అవాజ్ నాయకులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆర్‌డిఒకు మెమోరాండం సమర్పించారు. జెఎసి నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఈ శాంతియుత ర్యాలీకి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే కావలి పోలీసు వారికి మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రత్యామ్నాయ పంటలను వేయాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ఆనుమసముద్రం పంచాయతీ పరిధిలో, ఎఎస్‌పేట గ్రామాలలో ఖరీఫ్ -2025 సీజన్‌కు సంబంధించి, వరిపంటకు బదులుగా మినుము, పెసలు, అలసంద, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని, మండల వ్యవసాయాధికారిని టి.రజిని తెలియజేశారు. పంట మార్పిడి వల్ల నేలలో పోషకాల సమతుల్యత జరిగి, తెగుళ్ల కీటకాలను అదుపు చేయుట, సులభముగా ఉంటుందని తెలియజేశారు. అనుముసముద్రం గ్రామంలో మట్టి నమూనాల సేకరణ విధానము, మట్టి పరీక్షల ఉపయోగాలు, మట్టి నమూనాల ఆధారంగా ఎరువులు, సూక్ష్మ పోషకాల వాడకం తగ్గించి ఆదిక దిగుబడి సాధించవచ్చని తెలియజేశారు. అనంతరం రైతుల సమక్షంలో మట్టి నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో వివిఎ కె.శ్రీహరి, ఎఇఒ కె.చిరంజీవి, వై.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలోని కొన్ని తరగతులను తొలగించి, పక్కనే ఉన్న హిందూ పాఠశాలలో చేర్చడాన్ని నిరసిస్తూ, ఆ పాఠశాలలోనీ విద్యా కమిటీ చైర్మన్ షేక్ షాన్‌వాజ్ ఆ పాఠశాలలోని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి, సోమవారం కలెక్టరేట్లో అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో మార్పులో భాగంగా తమ ఉర్దూ పాఠశాలలోని కొన్ని తరగతులను తీసేయడం సరికాదని, సంఖ్యాపరంగా తరగతులలో అధిక రోలు ఉన్న ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం భావ్యం కాదని, మొదటి నుంచి తమ పిల్లలు ఉర్దూ మాతృభాషలోనే ఉన్న పాఠశాలలో చదువుతున్నారని ఇప్పుడు కొత్తగా తెలుగు పాఠశాలలో చేర్చడం సరికాదని, అంతేకాకుండా తమ గ్రామంప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రాంతం కాబట్టి ఇక్కడ హైదరాబాదు, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాల్లోని చాలా కుటుంబాల వారు ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని వారికి ప్రత్యేకంగా ఉర్దూ పాఠశాలలో ఉండడమే శ్రేయస్కరమని వ్యాఖ్యానించారు. కావున ఈ విషయాన్ని గమనించి తమ వినతిని స్వీకరించి యథావిధిగా అన్ని తరగతులను కొనసాగించాలని ఆ స్కూలు విద్యార్థుల తల్లిదండ్రులు, మైనారిటీ నాయకులు సంధాని, భాషా తదితరులు వేడుకుంటున్నారు.

మత్స్య సంపదను వేలం వేయొద్దు..

ప్రజాశక్తి-సంగం : కనిగిరి రిజర్వాయర్‌లో మత్స్య సంపదను వేలం వేయాలనే ప్రయత్నాలను విరమించుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ రిజర్వాయర్‌ను ఆధారం చేసుకుని వేలాదిమంది యానాదులు జీవనం సాగిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో మత్స్య సంపదను వేలం వేస్తే యానాదుల కుటుంబాలు వీధిన పడుతాయన్నారు. మత్స్యశాఖకు చెల్లించాల్సిన లీజు చెల్లించేందుకు కొంత సమయం ఇప్పించాలని కలెక్టర్‌ను కోరగా, సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌కు జాతి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, పొట్టేళ్ళ నాగరాజు, శివ నాగమణి, పోట్లూరు నాగరాజా, ఏకొల్లు శీనయ్య, బాలు, వెంకటేష్, సొసైటీ డైరెక్టర్లు బంగారయ్య, యల్లంపల్లి శీనయ్య, నరసయ్య, కత్తి బాలయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్యతో ఇబ్బందులు

ప్రజాశక్తి-సీతారాంపురం : సీతారాంపురం మండల పరిధిలోని చిన్ననాగంపల్లి, మరియాపురం నగరంలో తాగునీటి సమస్య ఉందని, గ్రామంలోని తాగునీటి బోరు పనిచేయకపోవడంతో నెలరోజులైనా ఆ బోరు రిపేరు చేసే పరిస్థితులు లేకపోవడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని స్థానికులు వాపోయారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తాగునీటి సమస్య ఏ గ్రామంలోనూ ఉండకూడదని పలుమార్లు చెప్పినిన స్థానిక అధికారులకు చెవికి ఎక్కకపోవడం సరికాదని ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి ఆ గ్రామంలోని తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ బుడంగుంట క్రాస్ వద్ద నిర్మిస్తున్న కామాక్షమ్మ ఆలయం వద్ద మేలో 12న జరపనున్న శిఖర ప్రతిష్ట కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను నిర్వాహకులు లక్ష్మి సంపూర్ణమ్మ సోమవారం బి.సి. భవన్ వ్యవస్థాపకులు చిన్న వరప్రసాద్, సీనియర్ అడ్వకేట్లు డాక్టర్ దర్శి ఈశ్వర్ అందజేశారు. స్థానిక స్నేహ కళాశాల నిర్వాహకులు తిరుపతి గౌడ్ సౌజన్యంతో ముద్రించిన ఆహ్వాన పత్రిక లను అమ్మవారి ఆలయం ముందు అందజేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రార్థించారు. శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి సహకరించిన వరప్రసాద్, డాక్టర్ దర్శి లను ఆలయ కమిటీ తరపున లక్ష్మి సంపూర్ణమ్మ ఆశీస్సులతో సత్కరించారు.

సిసి కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామ సెంటర్లో సోమవారం అవతిక కంపెనీ వారి సహకారం, గునిపిని సుబ్బారెడ్డి, సెంటర్లోని షాపు యజమానుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారని బిట్రగుంట ఎస్ఐ బొజ్జ నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణలో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రజలు కూడా ప్రతి సెంటర్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను అరికట్టవచ్చని తెలియజేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని సిడిపిఓ అన్నారు. కోవూరు సెక్టార్లోని కొత్తూరు రోడ్డు, సారెసారావు తోట అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందజేస్తున్నామని, దీని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్ వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోకపోతే కన్నులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. అనంతరం పౌష్టికాహారాన్ని వారికి తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, దుర్గ, ఆయాలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-మర్రిపాడు : నందవరం మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. 81మంది విద్యార్థులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోగా 71మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు.

ప్రజాశక్తి- సీతారాంపురం : ఏపి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు సోమవారం పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు 90 మంది ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోగా 73మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ షేక్ మునీబర్ రెహమాన్ తెలిపారు. విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : మండలంలోని మోడల్ స్కూల్లో సోమవారం ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న 110 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్సిపాల్ సైమన్ రాజు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

24న చెరకు రైతుల సదస్సు

- జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి-కోవూరు

చెరకు రైతుల సదస్సును 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు, దానిని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు రైతులకు పిలుపునిచ్చారు. స్థానిక సీతాపోలయ్య భవనంలో సోమవారం చెరకు రైతుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చెరకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గండవరపు శీనయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్యలు మాట్లాడారు. కోవూరు, కావలి, నెల్లూరు 3 నియోజక వర్గాల పరిధిలో 15 మండలాల్లోని రైతుల ఆర్థికాభివృద్ధికి సుగర్ ఫ్యాక్టరీ ఎంత గానో తోడ్పాటు ఇచ్చిందన్నారు. ఎన్నికైన పాలక వర్గాలు లేకుండా చేసి, అధికారుల పాలన లోకి తెచ్చిన గత ప్రభుత్వాల నిర్వాకంతో ఫ్యాక్టరీ మూత బడిందన్నారు. మూత బడిన నాటి నుంచి ఫ్యాక్టరీ తెరిపించాలని చెరకు రైతుల సంఘం ఆందోళన చేస్తుందన్నారు. గత 20 సంవత్సరాలు నుండి, ప్రతి ఎన్నికల సమయంలో అప్పటి అధికార, ప్రతిపక్షం

మాట్లాడుతున్న నాయకులు

నాయకులు తాము అధికారంలోకి వస్తే సహకార రంగంలోనే ఫ్యాక్టరీని తెరిపిస్తామని వాగ్దానాలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో విలువైన ఫ్యాక్టరీకి చెందిన 124 ఎకరాలను కారు చౌకగా కొట్టేయాలని ప్రయత్నం చేశారన్నారు. చెరకు రైతుల సంఘం ఆ ప్రయత్నాలను ఆపు చేస్తూ న్యాయ స్థానాలలో ఉత్తర్వులు తెచ్చిందన్నారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు అధికారం లోకి రాగానే ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీని అమలు చేయక పోగా ఫీజబిలిటీ లేదని ఫ్యాక్టరీని ఎపిఐఐసికి అప్పగించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటన చేశారన్నారు. దీనిపై భవిష్యత్తు కార్యాచరణ కోసం ఈనెల 24వ తేదీ సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగే సదస్సులో షేర్ దారులు, రైతులు ఫ్యాక్టరీ అభివృద్ధి కోరే వారందరు పాల్గొనాలని నాయకులు కోరారు 24వ తేదీ జరిగే దానిలో అల్ ఇండియా చెరకు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రన్, చెరకు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలియజేశారు. సమావేశంలో చెరకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిళ్లా రఘురామయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, వ్యకాస జిల్లా అధ్యక్షులు జొన్నల గడ్డ వెంకమరాజు, సిఐటియు జిల్లా నాయకులు గోనె దయాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్‌కె బాబు, నాయకులు జి.శేషయ్య, పి. మల్లికార్జున, పెద్ద అబ్బయ్య, కౌలు రైతు సంఘం నాయకులు జి. బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిపిసిఎల్‌కు భూములు ఇవ్వం..

- ఆనెమడుగు గ్రామ రైతులు

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం అనెమడుగు గ్రామంలోని రైతుల భూములను ప్రభుత్వం బి.పి.సి.ఎల్. కంపెనీకి కట్టబెట్టేందుకు భూ సేకరణ చేస్తుందని, అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతాము గానీ తమ భూములను మాత్రం ఇచ్చేదిలేదని ఆ గ్రామ రైతులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వారు కావలి ఆర్.డి.ఒ. కార్యాలయంలో డివిజనల్ పరిపాలనాధికారి ఆర్. సూర్యనారాయణ సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమభూములు కాపాడాలని పలుమార్లు జిల్లా కలెక్టర్, ఆర్.డి.ఓ. తదితర అధికారులకు అర్జీలు సమర్పించామని తెలిపారు.

అర్జీ ఇస్తున్న రైతులు, నాయకులు

ఆర్.డి.ఓ. స్పందించి, తమ ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, నాయకులు పేముల సీతారామయ్య, ఆర్.జయ రామయ్య, కె.రవీంద్ర, మందా చిన్నయ్య, రైతులున్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కావలి : మండలంలోని ఆముదాలదిన్నె గ్రామ పంచాయతీ సచివాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. శ్రీదేవి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు వివరాలు, పలు సర్వేలకు సంబంధించి ప్రగతిని తెలుసుకొని 100 శాతం ప్రగతిని సాధించే దిశగా సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేషసాయి, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు.

ఎస్‌సి వర్గీకరణపై విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30యేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్‌సి ఉపకులాలకు వర్గీకరణ ఆర్డినెన్సు సాధించిన శుభ తరుణంలో ఎం.ఆర్.పి.ఎస్, ఎంఎస్‌పి, ఎం.ఇ.ఎఫ్, ఆధ్వర్యంలో ఎం.ఎం.ఎస్, ఎం.ఎల్.ఎఫ్, విహెచ్‌పిఎస్ తో కలిసి కావలి పట్టణంలో విజయోత్సవ ర్యాలీ డప్పులతో, జెండాలతో కళ కళ లాడింది. బాబా సాహెబ్ అంబేడ్కర్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు పూలమాలల అలంకరణ, మంద కృష్ణ మాదిగ ఫొటోకు పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. తదనంతరం కేక్ కోసి అందరూ పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పి కావలి నియోజకవర్గ అధ్యక్షుడు అక్కిలిగుంట యేసు మాదిగ నాయకత్వం వహించగా ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు ఎం.ఇ.ఎఫ్. జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఇ.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొప్పర్తి కొండయ్య, ఎంఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌడపేరు కొండయ్య మాదిగ ముఖ్య అతిథులుగా విచ్చేసి గత 30యేళ్లుగా ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని నడిపించడంలో మంద కృష్ణ మాదిగ ఎదుర్కొన్న కష్టాలు, సాధించిన విజయాల గురించి తెలియజేశారు. ఎస్‌సి వర్గీకరణ తీర్పును అందించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, అందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్డినెన్సుతో ఎస్‌సి ఉపకులాలకు న్యాయం చేసిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు చేవూరి కిరణ్, ఎంఎస్‌పి నాయకులు జానకి మాల, ఎంఆర్‌పిఎస్ టౌన్ అధ్యక్షుడు మంద మహేష్, కత్తి శివయ్య, చేవూ వరప్రసాద్, కావలి నియోజకవర్గ ఎంఇఎఫ్ సీనియర్ నాయకులు సీతారామయ్య, ఓరుపల్లి సుధాకర్, మంద భాస్కర్, రాధయ్య, సుకుమార్, చంద్రశేఖర్ శ్రీహరి, రమణయ్య, చినరాములు రాఘవులు, సింగయ్య, నియోజకవరంలోని నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

గ్రావెల్‌ను తరింపులను అడ్డుకున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు మండల పరిధిలోని నల్లగొండ గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ మాఫియాను సోమవారం ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అడ్డుకున్నారు. గత కొన్ని రోజులుగా నల్లగొండ గ్రామం మైనింగ్ వద్ద అక్రమంగా జెసిబి ద్వారా తరలిస్తున్న గ్రావెల్‌ను గ్రామస్తులు తెలియడంతో ఈ విషయాన్ని పైఅధికారులకు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకువెళ్లారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ అదే గ్రామానికి చెందిన ప్రజలు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకురావడంతో ఆయన చొరవ తీసుకొని తన సిబ్బంది ద్వారా మైనింగ్ స్పాట్‌కు వెళ్లి అక్రమంగా తరలిస్తున్న హిటాచి మిషన్ ట్రిప్పర్‌లను, నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేశారు. అక్కడనుండి వెంటనే పైఅధికారులకు తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

ఈ విషయంపైన రెవెన్యూ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన ఎంఎల్‌ఎ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దామిశెట్టి మృతి

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలోని ప్రముఖ వైసిపి నాయకులు, దామిశెట్టి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్, డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్, 34వ వార్డ్ మాజీ మునిసిపల్ కౌన్సిలర్, కాపు నాయకులు దామిశెట్టి శ్రీనివాసనాయుడు (78) ఆదివారం ఉదయం గం 6.30 నిముషాలకు గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన అంత్యక్రియలు సోమవారం ఉదయం 9గంటలకు కావలి మండలం, సర్వాయపాలెం గ్రామం లోనివారి వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.

రేపు బీచ్ కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-కావలి

ఉమ్మడి నెల్లూరు జిల్లా బీచ్ కబడ్డీ జట్ల ఎంపిక 23న జరుపనున్నట్లు నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస్ కిరణ్, కార్యదర్శి వి.శ్రీనివాసులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. పురుషుల జట్లు 23వ తేదీ విడవలూరు మండలం రామతీర్థం బీచ్ వద్ద ఎంపిక జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 24వ తేదీ సాయంత్రం 3 గంటలకు కావలి రూరల్ మండలం తుమ్మలపెంట బీచ్ వద్ద స్త్రీల జట్లు ఎంపిక చేస్తామని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ ఎంపిక కార్యక్రమంలో పాల్గొని, ఎంపిక కావచ్చని పిలుపునిచ్చారు. ఎంపికైన జట్లు మే 3 నుండి 12వ తేదీ వరకు జరిగే 12వ అంతర్ జిల్లాల బీచ్ కబడ్డీ టోర్నమెంట్స్‌లో పాల్గొంటారని వివరించారు. వివరాలకు ఫోన్ 9440503548, 939085831 నెంబర్లను సంప్రదిం చాలన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలేవీ..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రొయ్యల పరిశ్రమలలో ప్రమాదాలు నిత్య కృత్యంగా మా రాయని నివారణ చర్యలు చేపట్టాలని సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండలంలోని అ నంతవరం, మహాలక్ష్మిపురం గ్రామాలలోని రొయ్యల కం పెనీల వద్ద కరపత్రాలు పంపిణీ చేసి కార్మికులతో మాట్లా డారు. పరిశ్రమలలో చోటుచేసుకొంటున్న ప్రమాదలకు ఇటీవల వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ లో అమ్మోనియం గ్యాస్ లీకైన ఘటన ప్రత్యక్ష ఉదాహరణ అన్నారు. జిల్లాలోని అన్ని రొయ్యల పరిశ్రమల లో భద్రతా ప్రమాణాలపై సేఫ్టీ అండ్ ఆడిటింగ్ నిర్వహిం చి కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న నాయకులు

కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి ఆరణి గోపి, ట్రెజరర్ ఎన్. శివ, శీను, సుబ్బయ్య, అన్నం వెంకటయ్య ఎన్. శీను, రమేష్, సారధి, లక్ష్మయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈకెవైసి పూర్తి చేయాలి

ప్రజాశక్తి- సీతారాంపురం

మండలంలోని రేషన్ కార్డు దారులు 23వ తేదీ లోపు ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తహశీల్దారి టీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కేవైసీ పూర్తి చేయని వారు జాబితా ఆయా గ్రామాల్లోని రేషన్ షాపుల డీలర్ల వద్ద అందుబాటులో ఉందని కార్డుదారులు వాటిని గమనించి ఈకెవైసి ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు.

పాఠశాలల్లో ఎంఇఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని బిజ్జంపల్లి, అప్పసముద్రం గ్రామాలలోని జిల్లా ఉన్నత పాఠశాల ట్రాన్సిషన్ తరగతులను సోమవారం మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పసముద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 21వ తేదీ నుండి ప్రతి పాఠశాలలో 1వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను 2వ తరగతి గదిలో అదేవిధంగా 2వ తరగతి పూర్తిచేసిన విద్యార్థులను 3వ తరగతి గదిలో ఆ విధంగా పదవ తరగతి వరకు విద్యార్థులను ప్రమోట్ చేసి ఆయా తరగతి గదులలో ప్రవేశం కల్పించి విద్యార్థులతో గేయాలు, కథలు, పద్యాలు, ఏదైనా విషయం గురించి మాట్లాడడం, తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తెలిపారు. స్వయంగా ఎంఇఒ పద్యాలు కథలు గేయాలు పాడి విద్యార్థులను అలరించారు. వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి

మాట్లాడుతున్న ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు

తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన

ప్రజాశక్తి-సీతారాంపురం

మండల పరిధిలోని రొంపితల గ్రామంలో సోమవారం సిపిఎం ఉదయగిరి ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడెల ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకవైపు నిరంతర ధరలు పెరుగుదల మరోవైపు గ్యాస్ సిలిండర్ పెరుగుదల మరోవైపు మన కురిసిన అకాల వర్షం వల్ల భారీ నష్టాలు సరిచూసినా రైతులు ఇంకో విద్యుత్ ఛార్జీల పెంపుతూ గ్రామాల్లోని ప్రజలు అల్లాడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల పెంపు నిలుపుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలు ఒక్కొక్క వ్యక్తికి రూ.1250 చొప్పున రావడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యుత్ ఛార్జీల పెంపుదల నిలుపుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడే రమణయ్య. వెంకట్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేలా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు.కోవూరులోని శాంతినగర్ 6వ వీధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను సోమవారం ఆయన పరశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పీజీఆర్ఎస్లో పారిశుధ్య సంబంధించిన ఫిర్యాదులు వస్తున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై తగు దృష్టి పెట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు ఉన్నారు.

పలుచోట్ల మట్టి నమూనా పరీక్షలు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలో ప్రస్తుతం వంట పొలాలు కోతలు పూర్తయి ఎడగారుకు సిద్ధమవుతున్న తరుణంలో మట్టి నమూనాలు సేకరించేందుకు రైతులు సహకరించాలని సహాయ వసాయ సంచాలకులు సుజాత అన్నారు. మండలంలోని వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం రైతులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ యుద్ధప్రాతిపదికన మట్టి నమూనాలు సేకరించి ఆ భూమిలో ఏ విధమైన లోటుపాట్లు ఉన్నాయో రైతులకు మట్టి పరీక్షా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులకు సహకరించి మట్టి నమూనాల సేకరణకు తమవంతుగా సహకారం అందించాలన్నారు. కోవూరు మండలానికి సంబంధించి 650 మట్టి నమూనాలను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. ప్రస్తుతం పొలాలకు నీటి విడుదల కాక మునుపే మట్టి నమూనాల లక్ష్యాలను పూర్తిచేయాలన్నారు. అనంతరం రైతులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె. శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాషిణి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : సీతారాంపురం రైతు సేవా కేంద్రంలో, వివిఎలకు భూసార పరీక్షలు, మట్టి నమూనా సేకరణపై ఎఎఒ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో ఖరీఫ్ 2025కు మట్టి నమూనా సేకరణ పై అవగాహన, నేలలోని నత్రజని, బాస్వరం, వెంటనే ఉందని విషయాన్ని సంబంధిత అధికారులు సూచనల మేరకు ఏ పొలంలో ఏయే పంటలు వేయాలో తెలుసుకొని ఆయా పొలాల పంటలు వేయాలన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : భూసార పరీక్షల ద్వారా బహుళ ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి పేర్కొన్నారు. మం డలంలోని తోటపల్లి గూడూరు బిట్ వన్, మాచర్లవారిపాలెం గ్రామాలలో భూసార పరీక్షలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శిరీష రాణి మాట్లాడుతూ రబీ ప్రత్యామ్నా య పంటలపై అవగాహన వుండాలని రైతులకు సూచించారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలని మండల పరిధిలోని మధువర్తి అన్నారెడ్డి పాలెం గ్రామాలలో సోమవారం వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పొలాల్లోని మట్టిని పరీక్షించి మట్టికి తగ్గట్టుగా ఎరువులను వాడుకోవాలని సారవంతమైన మట్టితో అధిక దిగుబడి పంటలను పండించుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 209 / 2022

M/s. State Bank of India,
Rep.by its **Chief Manager,** Town Branch, Railway Feeders Road, Nellore.
- Plaintiff

Vs

Bheematathi Goutham Kumar
- Defendant

Notice to Defendant

Bheematathi Goutham Kumar,
S/o **B. Sreenivasulu,** D.No.16/3/22G,
Srihari Nagar, Mini Bypass,
Opp. TDP Office, Nellore.

పై నెంబరు కేసులో వాది మీమీద బ్యాంక్ లోన్ బాకీ రాబట్టుకొనుటకు పైవారికోర్టులో దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే23-04-2025ది** న వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore

I.A.No. 967/2023

A.S.No. /2023

Daluvai Sreenivasulu - Petitioner / Appellant

Vs

1. Jadda Sandhya Kiranmayi
2.Shaik Basha - Respondents/Respondents

Notice

To,
R1. Jadda Sandhya Kiranmayi,
W/o Late **Venkateswara Rao,**
C/o J.Vijetha, Door No.27-1-1150,
2nd Floor, Patha Street, Balaji Nagar,
Nellore City, SPSR Nellore District.
R2. Shaik Basha, Resident of Kothapeta,
Kondapuram Mandal, Present residing at
Musunur, Kavali Mandal,
SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంట్ అప్పిలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీకు నోటీసు నిమిత్తం **తే09-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

కె.ఎం.క్రిష్ణ, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore

O.S.No. 259 / 2024

Bank of Baroda, Formerly Vijaya Bank,
Gotuvari Street, Brindavanam, Nellore.
Represented by its **Chief Manager,**
- Plaintiff

Vs

Shabana Pattan - Defendant

Notice

To,
Shabana Pattan, W/o **Chintala Shoban Babu,** resident of D.No. 2-9-54, Konneti Kayyalu, Kovuru, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే01-05-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామా ధమరేశ్వర్, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.